
# జత

గుమ్మడి రవీంద్రనాథ్



సెల్లార్‌లో ఉన్న పార్కింగ్ ప్లేస్‌లో సాంత్రోని నిలిపి హుందాగా ఆఫీస్ మెట్లెక్కసాగాడు ప్రణవ్. వీస్తున్న గాలికి ఊగుతున్న నెక్‌టై, ఆ నడకకొక గ్రేస్ నిస్తోంది. ముందు, కొన్ని అడుగుల దూరంలో నడుస్తోన్న రేవతిని చూసి నడక వేగం పెంచాడు– ఆమెను చేరుకుని జతగా అడుగులు వేయాలని.

## గంగూలీ షాట్స్ అదుర్స్

మధురాల అధరాలతో మైమరపించే నవ్వుతో గిలిగింతలు పెట్టే రోజా క్రికెటర్ సౌరవ్ గంగూలీ షాట్స్ ఎంత బాగా కొడతాడో అంటోంది. అసలు క్రికెట్ అంటేనే ఆసక్తి చూపని తాను అందరూ టీవీల ముందు కూర్చుని వరల్డ్‌కప్ మ్యాచ్‌లు చూస్తుంటే తన అన్నయ్యని వీరంతా ఎందుకిలా చూస్తారందిట. అన్నగారు క్రికెట్ గురించి చెప్పే సరికి ఉత్సాహం కలిగి చూడటం ప్రారంభించిందిట. సౌరవ్ కొట్టే ఫోర్లు, సిక్సర్లు చూసి – వాహ్ ఏచ్ అదిరిపోయేలా కొడుతున్నాడు పొగిడింది. తానిప్పుడు గంగూలీ ఫాన్‌గా మారిపోయాను అంది.



ముందు నుంచి చూస్తే ఎంత సౌందర్యమయమో, వెనుక నుండీ అంత ఆకర్షణీయం ఆమె. జఘన సీమను తాకేంత పొడగాటి జడ. అంత పొడుగున్నా కూడా చాలా ఒత్తుగా ఉంటుంది. జెనెటికల్‌గా వచ్చిందో ఏమో గానీ, గాఢమైన నల్లటి కురులవి. సిల్కీ మేఘం లాంటి ఆ జుట్టులో ఓ గొప్ప సొగసుంటుంది. ప్రాణాల్ని పిండేసేటంత గొప్ప ఆకర్షణుంటుంది. కుదురుగా ఒక క్రమపద్ధతిలో అడుగులు వేస్తూ, ఆమె నడిచే తీరు గుండెనైనా రసమయం చేసేయక మానదు.

మరో రెండడుగుల్లో ఆమెను చేరుకుంటాననగా, ఆఫీస్ గుమ్మంలోకి అడుగు పెట్టింది రేవతి. నేరుగా వెళ్లి తన సీట్లో కూర్చుంది.

ఆ ఆఫీసుకి ఛీఫ్ మేనేజరైన ప్రణవ్ కూడా తన ఛాంబర్ వైపు అడుగులు వేస్తుంటే, అతని క్రింది ఆఫీసర్లు, స్టాఫూ కొంతమంది తమ సీట్లోలోంచి లేచి, కొంతమంది లేవకుండాను విష్ చేసారు. వాళ్లకు ప్రతి నమస్కారం చేస్తూ తన ఛాంబర్‌లోకి వెళ్లాడు ప్రణవ్.

రేవతి అదే ఆఫీసులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తోంది. ఆమె కాకుండా మరో ముగ్గురు స్త్రీలు అక్కడ పని చేస్తున్నారు- వివిధ స్థాయిల్లో. అందర్లోకి రేవతే అందమైనది కావడం ఒక్కటే కారణం కాదు- ఛీఫ్ మేనేజర్ ప్రణవ్‌కి ఆమె అంటే ఆసక్తి రగలడానికి!!

❀❀❀

క్రమ క్రమంగా ఆఫీసు పనిలో నిమగ్నమైనప్పటికీ, ప్రొద్దున రేవతి జడా నడకా రేపిన అలజడి మాత్రం మనసులోంచి మాయవవ్వడం లేదెందుకో- ప్రణవ్‌కి. జఘనంపై నర్తించే ఆ జడ సోయగం, మూత తీయగానే వచ్చే కొత్త అత్తరుసీసా సువాసనలా గుండె కండరాల్లో కదుల్తోంది!

ఫైల్స్‌మీద సంతకాలు చేయడం, డిప్యూటీ మేనేజర్లతో వ్యాపార లక్ష్యాలను గురించి చర్చించడం, స్టెనోగ్రాఫర్‌కి ఉత్తరాలు డిక్టేటు చేయడం... అన్ని యథాలాపంగా జరుగుతున్నాయి. ప్రతి పన్లోను, ప్రతి క్షణమూ, లయగా కదిలే ఆ జడ కుచ్చూ, బాగా యాలకులు వేసి చేసిన తీయటి జున్ను ముక్కలాంటి వీపూ, అతని మనసులోపల్లోపల రమణీయ దృశ్యాల్లా నిలిచిపోతున్నాయి.

మధ్యాహ్నం ఒకటిన్నరకు లంచ్ బ్రేక్.

కానీ, ఒకటీ- పది నిమిషాలైనప్పుడు బెల్ నొక్కాడు ప్రణవ్.

డోర్ తెరుచుకుని, లోపలికొచ్చాడు అటెండర్.

''రేవతి గార్ని ఒకసారి రమ్మను'' చెప్పాడు- చాలా 'అఫీషియల్' గా ధ్వనించేలా జాగ్రత్తపడి.

అటెండర్ బయటకు వెళ్లిపోయాడు. తలుపు మూసుకుపోయింది.

ఇంకొన్ని క్షణాల్లో రేవతి లోపలికి వస్తుందన్న ఊహ టెన్స్‌గా చేస్తోందతన్ని. గుండె వేగం కొద్దికొద్దిగా పెరగడం తెలుస్తోంది- తనకే. చేతిలోని పెన్ వేళ్ల మధ్య బిగుసుకుంటోందీ- అనిర్వచనీయమైన ఉద్విగ్నతతో.

ఎన్నో ఏళ్ల తపస్సు ఫలితంగా, దర్శనమివ్వబోతున్నదైనాన్ని చూడబోయే సమయాన కలిగే సంతోషపు ఉత్కంఠ లాంటిది అతని గుండెల్లో పొరలు పొరలుగా పేరుకుంటోంది.

రివాల్వింగ్ ఛైర్‌లో ఒకసారి విరుచుకుని దీర్ఘంగా రెండు మూడుసార్లు శ్వాస వదిలాడు. చిన్న చిన్న టెన్షన్‌ల నుంచి తేరుకోడానికి అతడలా 'డీప్ బ్రీతింగ్' టెక్నిక్‌ని అమలు పరుస్తుంటాడు. ఏసీ బాగానే పని చేస్తున్నా స్వల్పంగా చమటలు పట్టసాగాయి నుదిటి మీద. తలుపు తెరుచుకునే చిరు సవ్వడి కోసం తహ తహ పడ్తున్నాయి అతని చెవులు.

సరిగ్గా పావు నిమిషం తర్వాత, రేవతి అడుగు పెట్టింది లోపలికి- ఆమె వెనుకే తలుపు మూసుకుపోతూంటే.

''కమ్ రేవతీ, టేక్ యువర్ సీట్'' అన్నాడు లోలోపల భావోద్వేగాల ఛాయలేవీ స్వరంలో కనపడనీకుండా.

ఆమె అతనికి ఎదురుగా కూర్చుని ''చెప్పండి సర్'' అంది.

కానీ, అతనలాగే ఆమె ముఖంలోకి తదేకంగా చూస్తుండిపోయాడు- ఏమీ చెప్పకుండా. వెన్నెల్ని సృష్టించడం చందమామకే కాదు మాకూ చేతనౌను అన్నట్టు స్వచ్ఛంగా, కాంతి సరస్సుల్లా ధగ ధగ లాడ్తున్నాయి ఆమె కళ్లు. చెట్టుమీదే పండిపోయిన మామిడిపండులోని కమ్మదనం లాంటి నవ నవ మెరిసే బుగ్గలు. సాయంత్రం వేళ సముద్రతీరం వెంబడి వీచే చల్లటి గాలి తెమ్మెర లాంటి పెదవంచు. కాశ్మీర్ యాపిల్‌కి కుంకుమ కూరినట్టున్న ఎర టి అధరం. వేయి నందివర్ధనాలు ఒకేసారీ విచ్చుకున్నట్టు- కంటి చూపు!

''యు ఆర్ ఎక్స్‌క్విజిట్లీ బ్యూటీఫుల్ టుడే'' చాలా మంద్రంగా వచ్చిందా పంక్తి అతని పెదాల్లోంచి. ఆ మాట అని, అతను తన సీట్లోంచి లేచి నిలబడ్డాడు.

ఆమె కనుబొమలు ముడిచింది.

''పిలిచింది ఎందుకో చెప్పండి'' సూటిగా వచ్చిందా ప్రశ్న రేవతి నుండి.

''ఏం లేదు రేవతీ...'' అతను అడుగుముందుకు వేస్తూ చెప్పసాగాడు. ''...అయ్ థింక్ అయామ్ ఇన్ లవ్ విత్యూ హెడ్ వోవర్ హీల్స్. చాలా రోజుల్నుంచీ నాలో ఒక కోరిక వుంది. అదేంటంటే...'' అంటూనే వెళ్లి, ఛాంబర్ తలుపుకి బోల్టు పెట్టేసాడు.

నిప్పు మీద కాలు పెట్టినట్టు దిగ్గున లేచింది




రేవతి. అప్పుడు సరిగ్గా ఒకటిన్నరయింది టైం.

జరుగుతున్నదేమిటో స్పష్టమవ్వబోయే లోపే, అతను ఆమెకు చాలా సమీపంలోకి వచ్చేశాడు.

''తలుపెందుకు మూసేరు? నే వెళ్తాను. ఆఫీస్‌కి సంబంధించిన పనేమైనా ఉంటే చె...''

''ది లంచ్ బ్రేక్...'' అంటూ గబుక్కున ఆమె చేయి పట్టుకున్నాడు. ''...ప్లీజ్ రేవతీ, ఒక్కసారి'' అతను బ్రతిమాలుతూనే, ఆమెను కౌగిలించుకున్నాడు.

ఊహించని ఆ పరిణామానికి ఆమెకో క్షణం మెదడు మొద్దుబారినట్లైపోయింది.

''ఏంటిది? ప్లీజ్ వదలండి. మీ భార్యకు చెప్తాను... మీరిలా బిహేవ్ చేస్తున్నారని...''

ఆ మాటతో ఒక్కసారిగా అతను కంగారుపడిపోయాడు. ఆ కంగారులో ఆమెను వదిలేశాడు కూడా.

చివ్వున ఆమె అక్కడ నుండి కదిలిందీ అదే అదనుగా. రెండడుగులు వేసిందో లేదో, అతను మళ్లీ పట్టుకున్నాడు ఆమె చేయిని. ఈసారి మరింత గట్టిగా! ఆమె నివ్వెరపోయింది! ఈసారి భయం కొట్టొచ్చినట్టు కన్పడ్తోంది ఆమె కన్నుల్లో. ''చెప్పినా సరే వదల్ను'' అంటూ టక్కున ఆమె పెదవందేసుకున్నాడు తన నోటితో.

''బయట అందరూ లంచ్ చేస్తున్నారు నేనూ చేస్తాను. ని...న్ను!''

అంటూ కుడిచేతిని ఆమె పొట్టమీదికి జరిపాడు.

''ఛీ.. వదలండి''

''వదుల్తాను. ఒక్కసారి కరిగిపోనీ మరీ!.... నీలో..'' అంటూ టేబిల్‌మీది ఫైల్స్‌నీ, పెన్ స్టాండ్‌నీ, ప్రక్కకు జరిపాడు... ఆమెతో అమరిపోవడానికి అనువుగా!!

❀❀❀

సరిగ్గా ఇరవైఐదు నిమిషాల తర్వాత ఆ ఛాంబర్ నుండి బయటకు వచ్చింది రేవతి. అడుగులు ఎలా పడ్డాయో తెలీదు. వంచిన తల ఎత్తకుండా వచ్చి తన సీట్లో కూలబడింది! ఎదురుగా వీణ అనే టైపిస్ట్ అదో మాదిరిగా చూసింది రేవతి వంక! వీణ వైపు చూసే ధైర్యం లేనట్లు టక్కున చూపు తిప్పేసుకుంది రేవతి.

సరిగ్గా అదే క్షణంలో... అటెండర్ ఆమె టేబిల్ దగ్గరకు వచ్చి ''సార్ రమ్మంటున్నారు మేడమ్ మీకు ఫోనట'' అని చెప్పాడు.

ఫోనా? ఈ టైమ్‌లోనా? ఛీఫ్ మేనేజర్ గదికి చేసి రమ్మనేదెవరు?

ఆలోచిస్తున్నా... తల మాత్రం పైకి ఎత్తకుండానే, కొంగు నిండుగా కప్పుకుని, తిరిగి ప్రణవ్ ఛాంబర్‌కి వెళ్లింది రేవతి.

''ఫోన్ ఫర్ యూ'' అన్నాడు ప్రణవ్- చిలిపిగానూ, తృప్తిగానూ ఆమెను చూస్తూ. అదేమీ పట్టనట్టు ఫోన్ అందుకుంది రేవతి.

''హెలో'' అంది.

''నేను మమ్మీ! కార్తీక్‌ని...'' అవతలున్నది తన కొడుకని గుర్తించగానే ఫోన్ గట్టిగా పట్టుకుంది.

''రేయ్ కార్తీక్, ఎక్కడ నుంచి?''

''ఇంటి నుండే''

''స్కూలు?''

''టీచర్స్‌కు ఏదో మీటింగుందట. మధ్యాహ్నం శలవిచ్చేశారు.''




''ఏంటి చెప్పు. లంచ్ చేశావా?''

''ఆ. మరేమో మమ్మీ, మా క్లాస్‌లో వేణుగాడికి, వాళ్ల డాడీ చిన్న టేబిలూ, చెయిర్ కొనిచ్చార్ట...స్టడీకి. నాకూ కావాలి...''

టేబుల్ అన్నమాట వినగానే ఆమె ముఖంలో వెచ్చని ఆవిర్లొచ్చి చేరాయి.

కార్తీక్ ఫోన్లో చెబ్తూనే ఉన్నాడు.'' ...డాడీ నడిగాను కొనిస్తానన్నారు. మీ మమ్మితో కూడా చెప్పు అని నిన్ను పిలిచారు''

''చిన్ని టేబిల్ ఏంటి నాన్నా, పెద్ద టేబిలే కొనిస్తారు మీ డాడీ!'' ప్రణవ్ వైపు చిలిపిగా చూస్తూ చెప్పింది రేవతి.

''డాడీ కొకసారివ్''

''మీ సుపుత్రుడు...'' అంటూ, ప్రణవ్‌కి ఫోనందించింది.

''డాడీ! పెద్దదైనా చిన్నదైనా నా టేబిల్ నేనెవ్వరికీ ఇవ్వను.''

''ఒకే! అగ్రీడ్'' అన్నాడు ప్రణవ్ నవ్వాపుకుని.

ఫోన్ పెట్టేసి, రేవతి వంక చూసి, చూశావా? భార్యా భర్తలిద్దరూ ఒకే ఆఫీసులో పని చేయడం మూలంగా అప్పుడప్పుడు ఇలాంటి టేబిల్-టాప్ థ్రిల్స్ పొందే వీలుంటుంది. బైది బై నువ్వాఫీసుకొచ్చేప్పుడు ముడి వేసుకొస్తే బెటరు. జడ చాలా డేంజరస్. అదొక పెద్ద ఫాటల్ అట్రాక్షనైపోయింది నా ప్రాణానికి.

ఒకసారి ప్రణవ్ ముఖంలోకి సూటిగా చూసి ''ఇంకెప్పుడూ లంచ్ అవర్లో మీ ఛాంబర్‌కి రాను'' అనేసి చక చక వెళ్లిపోతుంటే-

''ఆగాగు...'' అంటూ పిలిచాడు ప్రణవ్...'' ఇది తీసుకుని వెళ్లు. లేకుంటే బయట అందరికీ అనుమానం వచ్చేస్తుంది.''

గుమ్మందాకా వెళ్లినదల్లా టక్కున ఆగి వెనక్కు తిరిగింది రేవతి. అతని తెల్లటి షర్ట్ జేబు దగ్గర అతుక్కుని ఉంది- తన బొట్టు స్టిక్కర్! అప్పుడర్థమైంది ఆమెకు- వీణ ఇందాక అదోలా చూసినదెందుకో!

''మైగాడ్! అంటే, ఇందాక బొట్టు లేకుండానే బైటకు వెళ్లానా?'' అనుకుంటూ, గబ గబా వెనక్కు వచ్చి ఆ బొట్టు బిళ్లని తీసి నుదుటికి పెట్టుకుంది.

''ఇంత అల్లరి హబ్బీకి భార్యనైనందుకు బొట్టు బిళ్లల స్టాకెప్పుడూ దగ్గర ఉంచుకోవాలని నేను'' అంటూ అతని టై ముడిని కుదురుగా సర్ది, బయటకు వచ్చేసింది రేవతి- కొస మెరుపుగా అతని ముక్కుని కొరికి! తృప్తిగా నవ్వుకున్నాడు ప్రణవ్-

వెళ్తున్న భార్య జడవైపే మళ్లీ తన్మయంగా చూస్తూ!!